స్వల్పంగా తగ్గిన పోలింగ్ శాతం

- భువనగిరి నియోజకవర్గంలో 89.91 శాతం నమోదు
- అత్యధికంగా భూదాన్‌పోచంపల్లి మండలంలో 92.71%
- అత్యల్పంగా భువనగిరి మండలంలో 86.48% నమోదు
- 2018 ఎన్నికలతో పోలిస్తే 0.42శాతం తగ్గుదల



భువనగిరి : బస్వాపురం జెడ్పీ హైస్కూల్‌లో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న మహిళలు (ఫైల్)

భువనగిరి : 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే భువనగిరి నియోజకవర్గంలో ఈ సారి పోలింగ్ శాతం స్వల్పంగా తగ్గింది. నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గంలో 89.91 శాతం పోలింగ్ నమోదయ్యింది. నియోజకవర్గంలోని భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండలాలు ఉన్నాయి. వీటిలో మొత్తం 2,16,941 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు1,07,618 మంది ఉండగా స్త్రీలు 1,09,322 మంది.. ఒకరు ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. కాగా గురువారం జరిగిన పోలింగ్‌లో మొత్తం 1,95060 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 97,572, స్త్రీలు 97,488 మంది ఉన్నారు. దీంతో మొత్తం 89.91 శాతం పోలింగ్ నమోదయ్యింది. నియోజకవర్గంలో అత్యధికంగా భూదాన్‌పోచంపల్లి మండలంలో 92.71 శాతం పోలంగ్ నమోదు కాగా అత్యల్పంగా భువనగిరి మండలంలో 86.48 శాతం పోలింగ్ నమోదయ్యింది. 2018లో 90.33 శాతం పోలింగ్ నమోదు కాగా ప్రస్తుతం 89.91 శాతం నమోదయ్యింది. గత పోలింగ్‌తో పోల్చి చూస్తే ఈ సారి స్వల్పంగా 0.42శాతం తగ్గింది.

భువనగిరి నియోజకవర్గంలో పోలింగ్ నమోదు వివరాలు

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
భువనగిరి	85085	73581	86.48
బీబీనగర్	41268	37883	91.80
పోచంపల్లి	42851	39729	92.71
వలిగొండ	47737	43867	91.89
మొత్తం	216941	195060	89.91

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు ప్రాచీన శివాలయంలో పూజలు చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : దేశంలోని పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడులోని ప్రాచీన శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ నియంత పాలనను అంతమొందించాలనే ఆలోచనతో యువతీయువకులు, ఉద్యోగులు ఉన్నారన్నారు. వారి ఆలోచనను గురువారం జరిగిన ఎన్నికల్లో అమలుచేసి బీఆర్ఎస్ నాయకులను ఇంటికి పంపించే పనిచేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 80 మందికిపైగా భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని, ఇక కేసీఆర్ కుటుంబం ప్రగతి భవన్ ఖాళీ చేయక తప్పదన్నారు. డిసెంబర్ 4న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలుచేసి తీరుతుందన్నారు. మునుగోడు నియోజకవర్గ ఓటర్లు తనకు ఓట్లు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మేకల ప్రమోద్‌రెడ్డి, పందుల భాస్కర్, ఎండీ అన్వర్, పాల్వాయి జితేందర్ రెడ్డి, జంగిలి నాగరాజు, మునుగోటి సాయి, జిట్టగోని సైదులు, సులేమాన్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్లలో అనారోగ్యంతో మృతి చెందిన గనగాని స్వామి కుటుంబాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి రూ. 5వేలు, గ్రామ శాఖ రూ. 5వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు సూదగాని శ్రీహరి, కందుల సంతోష్, నిమ్మల నర్సయ్య, నార్కట్‌పల్లి సహదేవ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో 92.71శాతం పోలింగ్

- మండలంలో మొత్తం ఓట్లు 42,851
- పోలైన ఓట్లు 39,729



భూదాన్‌పోచంపల్లిలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు (ఫైల్)

భూదాన్‌పోచంపల్లి : నవంబర్ 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో 92.71శాతం పోలింగ్ నమోదైంది. మండలవ్యాప్తంగా 42,851 మంది ఓటర్లు ఉండగా.. 39,729 మంది (92.71 శాతం) తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పోచంపల్లి, ముక్తాపూర్, రేవనపల్లిలో మొత్తం 15,474 ఓట్లకు గాను 14,024 ఓట్లు (90.62శాతం) పోలయ్యాయి. మండల పరిధిలోని గ్రామాల్లో మొత్తం 27,377 ఓట్లకు గాను 25,705 ఓట్లు (93.89 శాతం) పోలయ్యాయి. అత్యధికంగా దంతూర్‌లో 97.26శాతం , అత్యల్పంగా సాయినగర్‌లో 79.59 శాతం పోలింగ్ నమోదైంది.

మున్సిపాలిటీలో పోలింగ్ ఇలా...

పోచంపల్లి పట్టణంలో 12,002 ఓట్లకు గాను 10,724 ఓట్లు(89.35శాతం), ముక్తాపూర్‌లో 1865 ఓట్లకు గాను 1788(95.87%), రేవనపల్లిలో 1607 ఓట్లకు గాను 1512 (94.8%) ఓట్లు పోలయ్యాయి. అయితే మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో పురుషుల (5296) కంటే స్త్రీలు అధికంగా 5428 మంది ఓటేశారు.

గ్రామాల్లో పెరిగిన పోలింగ్..

సాయినగర్‌లో 681 ఓటర్లకు గాను 542 ఓట్లు (79.59 శాతం), దేశ్‌ముఖిలో 1309 ఓటర్లకు గాను 1163 ఓట్లు (88.85శాతం), పిలాయిపల్లిలో 2392 ఓటర్లకు గాను 2230 ఓట్లు(93.22శాతం), పెద్దగూడెంలో 1418ఓట్లకు 1341 ఓట్లు(94.56 శాతం), జగత్‌పల్లిలో 658ఓట్లకు 617 ఓట్లు (93.76శాతం), అలీనగర్‌లో 565 ఓట్లకు గాను 549 (97.17శాతం), జూలూరులో 2795 ఓట్లకు గాను 2632 ఓట్లు (94.16 శాతం), కప్రాయిపల్లిలో 1466 ఓట్లకు 1424 (97.13శాతం), పెద్దరావులపల్లిలో 1592 ఓట్లకు 1538 (96.60 శాతం), ఇంద్రియాలలో1899 ఓట్లకు గాను 1789 ఓట్లు (94.20శాతం), రాంలింగంపల్లిలో 583 ఓట్లకు 561 ఓట్లు (96.23శాతం), గౌస్‌కొండలో 1039 ఓట్లను 977 ఓట్లు (94.03శాతం), శివారెడ్డిగూడెంలో 1420 ఓట్లకు 1285 ఓట్లు (90.49శాతం), భీమనపల్లిలో 1122 ఓట్లకు 1067 ఓట్లు (95.10శాతం), హైదర్‌పూర్‌లో 278 ఓట్లకు గాను 266 ఓట్లు (95.68శాతం) కనుముకులలో 866 ఓట్లకు 795 ఓట్లు(91.80 శాతం), జలాల్‌పురంలో 1043 ఓట్లకు 993 ఓట్లు (95.21శాతం), మెహర్‌నగర్‌లో 698 ఓట్లకు 671 ఓట్లు (96.13శాతం), దంతూర్‌లో 1057 ఓట్లకు గాను 1028 (97.26శాతం), వంకమామిడి లో1152 ఓట్లకు గాను 1074 ఓట్లు (93.23శాతం), ధర్మాపల్లిరెడ్డిపల్లిలో 580 ఓట్లకు గాను 535 ఓట్లు (92.24శాతం), జిబ్లక్‌పల్లిలో 1470 ఓట్లకు గాను, 1410 ఓట్లు (95.91 శాతం), దోతిగూడెం గ్రామంలో 757 ఓట్లకు గాను 708 ఓట్లు (93.53 శాతం), అంతమ్మగూడెం గ్రామంలో లో 537 ఓట్లకు గాను 510 ఓట్లు (94.97శాతం) పోలయ్యాయి.

ఆలేరు నియోజకవర్గంలో 90.77శాతం నమోదు

- మొత్తం ఓట్లు 2,33,266
- పోలైన ఓట్లు 2,11,744
- బొమ్మలరామారం మండలంలో అత్యధికంగా 93.64శాతం,
- ఆలేరు మండలంలో అత్యల్పంగా 86.41శాతం పోలింగ్ నమోదు



యాదగిరిగుట్ట : 145వ బూత్‌లో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసింది. నియోజకవర్గంలో 90.77 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 2,33,266 ఓట్లు ఉండగా.. ఇందులో 1,16,708 పురుషులు, 1,16,539 మహిళలు, 19 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. ఇందులో 2,11,744 మంది ఓటును వినియోగించుకున్నారు. 1,07,278 పురుషులు, 1,04,447 మహిళలు, 19మంది ఇతరులు తమ ఓటును సద్వినియోగం చేసుకోవడంతో 90.77శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా బొమ్మలరామారంలో 93.64శాతం, అత్యల్పంగా ఆలేరు మండలంలో 86.41శాతం నమోదైంది.

మండలాల వారీగా..

ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయా మండలాల్లోని గ్రామాల్లో అధికంగా, తక్కువగా పోలింగ్ నమోదు అయింది. యాదగిరిగుట్ట మండలంలోని మైలార్‌గూడెంలోని 138వ బూత్‌లో అత్యధికంగా 97.16 శాతం నమోదవగా అత్యల్పంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 150పోలింగ్ బూత్‌లో 73.67శాతం ఓట్లు పోలయ్యాయి. తుర్కపల్లి మండలం గోగులగుట్టతండాలో 95.92 శాతం అధికంగా, గోపాల్‌పురంలో 88.65 శాతం తక్కువగా, రాజాపేట మండలం పాముకుంటలో 97.53శాతం అధికంగా, రాజాపేటలోని 98 పోలింగ్ బూత్‌లో 84.77 తక్కువగా పోలింగ్ నమోదైంది. ఆత్మకూరు(ఎం) మండలం మోదుబావిగూడెంలో 97.36 అధికంగా, అత్యల్పంగా ఆత్మకూరు(ఎం)లో 88.47 శాతం ఓట్లు పోలయ్యాయి. గుండాల మండలంలో అత్యధికంగా బురుజుబావిలో 96.91 శాతం, అత్యల్పంగా గుండాలలో 89.29శాతం, మోటకొండూర్ మండలంలోని అమ్మనబోలు, మాటూరులో 95.61 శాతం అధికంగా, మోటకొండూర్‌లోని 211 బూత్‌లో అత్యల్పంగా 82.61శాతం పోలింగ్ జరిగింది. బొమ్మలరామారం మండలంలో అత్యధికంగా సోమాజిపల్లిలో 99.29శాతం కాగా బొమ్మలరామరంలోని 21 బూత్‌లో 87.65శాతం పోలింగ్ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో 90శాతానికి తక్కువగా పోలింగ్ కావడానికి ప్రధానంగా ఓటర్లు వివిధ ప్రాంతాల్లో ఉన్న వారు సొంత ప్రాంతాలకు వచ్చి ఓటు వినియోగించుకోలేదు. వారికి కోసం ఆయా పార్టీలు ప్రత్యేక ఏర్పాట్లు చేసినప్పటికీ ఓటుపై ఆసక్తి చూపలేదు.

మండలాల వారీగా పోలింగ్ వివరాలు

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
బొమ్మలరామారం	28,692	26,868	93.64
తుర్కపల్లి	27,323	25,328	92.70
రాజాపేట	29,364	26,678	90.85
యాదగిరిగుట్ట	40,496	36,042	89.00
ఆలేరు	34,246	29,591	86.41
మోటకొండూర్	20,453	18,696	91.41
గుండాల	25,339	23,422	92.43
ఆత్మకూరు(ఎం)	24,654	22,728	92.19
వలిగొండ (97)	2,699	2,391	88.59
మొత్తం	2,33,266	2,11,744	90.77

పెరిగిన పోలింగ్ శాతం.. కలిసొచ్చేదెవరికి!



చౌటుప్పల్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలో నిలబడిన ఓటర్లు (ఫైల్)

- మునుగోడులో 91.89శాతం పోలింగ్
- మెజార్టీపై ఎవరి ధీమా వారిదే

మునుగోడు : నవంబర్ 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో ఎప్పుడు లేని విధంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లు అధిక శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. మునుగోడు నియోజకవర్గం 1967లో ఏర్పాటు కాగా అప్పుడు జరిగిన ఎన్నికల్లో 63.93 శాతం పోలింగ్ నమోదయింది. ఎన్నికలు జరిగిన ప్రతిసారి 60 నుంచి 76 శాతం వరకు పోలింగ్ నమోదయింది. కాగా 2014లో 82.14 శాతం, 2018లో 91.30 శాతం పోలింగ్ నమోదయింది. అయితే గురువారం జరిగిన ఎన్నికల్లో ఊహించని రీతిలో 91.89 శాతం పోలింగ్ నమోదయింది. 2022 నవంబర్ 3న జరిగిన మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో మూడు పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో అప్పుడు 93 శాతం పోలింగ్ నమోదయింది. 2023 నవంబర్ 30న జరిగిన సాధారణ ఎన్నికల్లో గతంలో కంటే అధికంగా 1.69 శాతం పోలింగ్ నమోదై నల్లగొండ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అధిక సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఓటర్లు ఎవరికి వేసి ఉంటారనే ప్రశ్న ప్రతి ఒక్కరిలో మొదలైంది.

ఓటు హక్కు వినియోగించుకున్న 231197 మంది ఓటర్లు

మునుగోడు నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉండగా.. మొత్తం 2,52,648 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. వారిలో ఈ ఎన్నికల్లో 2,31,197 మంది ఓట్లు వేశారు. అందులో స్త్రీలు 1,15,082, పురుషులు 1,16,114 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మునుగోడు మండలంలో మొత్తం 36,816 మంది ఓటర్లు ఉండగా 33,825 మంది ఓట్లు వేశారు. 91.88 శాతం పోలింగ్ నమోదయింది. చండూరులో 34,619 మంది ఓటర్లకు 31,694 మంది వేయగా 91.55 శాతం, మర్రిగూడలో 26,580 మంది ఓటర్లకు 26,171 వేయగా 88.48 శాతం, చౌటుప్పల్‌లో 62,869 మంది ఓటర్లకు 58,153 మంది ఓటు వేయగా 92.50 శాతం, సంస్థాన్ నారాయణపురం మండలంలో మొత్తం ఓట్లు 38,542 ఉన్నాయి. అందులో పురుషులు 19390, స్త్రీలు 19152 ఉన్నారు. మొత్తం 35521 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 18,049, స్త్రీలు 17,472 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 92.16 శాతం పోలింగ్ నమోదయింది. నాంపల్లిలో 35,122 మంది ఓటర్లకు 32,129 మంది ఓటు వేయగా 91.48 శాతం, గట్టుప్పల్ 15,100 మంది ఓటర్లకు 13,704 మంది ఓటు వేయగా 90.75 శాతం పోలింగ్ నమోదయింది. మర్రిగూడ మండలంలో తప్ప మిగతా ఆరు మండలాల్లో 90 శాతంకు పైగా పోలింగ్ నమోదయింది.

ఎవరి ధీమా వారిదే..

పెరిగిన ఓటింగ్ శాతంతో ఆ ఓట్లు తమకే కలిసి వస్తాయని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న తమకు అధికంగా ఓట్లు వస్తాయని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతోపాటు ఏడాది క్రితం మునుగోడులో ఉప ఎన్నిక తీసుకొచ్చి నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అధికంగా ఓటు వేశారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా ఈ నెల 3న వెలువడనున్న ఫలితాల్లో పెరిగిన ఓట్ల శాతం ఎవరికి లాభం చేకూర్చిందో తేలనుంది.

గొంగిడి మహేందర్‌రెడ్డిపై దాడి చేయడం తగదు



ఆలేరు రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న గంగుల శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం): డీసీసీబీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొంగిడి మహేందర్‌రెడ్డిపై దాడి చేయడం పిరికిపందల చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గొంగిడి మహేందర్ రెడ్డికి వెంటనే క్షమాపణలు చెప్పకుంటే తగిన విధంగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆయన వెంట మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, కాంబోజు భాను, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, ఎంపీటీసీ యాస కవిత పాల్గొన్నారు.

దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఆలేరురూరల్ : డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై కొలనుపాకలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే భయంతోనే గొంగిడి మహేందర్‌రెడ్డి పై దాడి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎమ్.మల్లేషం, మండల బీఆర్ఎస్ సెక్రెటరి జనరల్ రామ్‌నర్సయ్య, గ్యాదపాక నాగరాజు, కిష్టయ్య, పాండరి, భానుచందర్, పాపిరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన బీర్ల అయిలయ్య



రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్ల అయిలయ్య శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆలేరులో జరిగిన పోలింగ్ సరళిని వివరించారు. ఆయన వెంట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషిచేయాలి



రామన్నపేట : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



మోత్కూరు : ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది



గుండాలలో..

రామన్నపేట : ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ అశ్వినికుమార్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు చందస్వి, శివసాయి, సూపర్‌వైజర్లు చంద్రకళ, గోపాలు, అండాలు, వాణిశ్రీ, మల్లేశం, ఏఎన్ఎంలు మంజుల, సాదియా, గౌసియా, స్వరూప, గీత, కేతమ్మ, పద్మ, ఆదిలక్ష్మి, సంధ్య, రజిత, ప్రశాంతి, అరుంధతి, కవిత, రమణ, రత్న, నీరజ, ఇందిర, లలిత, అనురాధ, జానకి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

బొమ్మలరామారం : ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు క్రాంతి కుమార్, తేజ, లలిత, జనార్దన్, షబీరా, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

మోత్కూరు : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పీహెచ్‌సీతో పాటు మండలంలోని దాచారం, పొడిచేడు, పాటిమట్ల, కొండగడప, బుజిలాపురం సబ్ సెంటర్ల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పల్లె డాక్టర్ మోబిన్, సీహెచ్ఓ దేవకి, ఎంఎల్‌హెచ్‌పీలు ఎడ్ల దివ్య, మేడ సుష్మిత, స్టాఫ్ నర్సు స్లీవా, ఏఎన్ఎంలు నాగమణి, శైలజ, రాములమ్మ, ఇందిర, ఫార్మాసిస్టు తేజశ్రీ, సిబ్బంది మధు, అన్నపూర్ణ, లలిత పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

గుండాల : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని మండల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్‌కు నివారణే మార్గమని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హైమావతి, సీహెచ్ఓ భాషయ్య, సిబ్బంది నాగజ్యోతి, సుజాత, సుష్మిత, రాజు పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనే ధ్యేయం

మర్రిగూడ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యాధికారులు, సిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్‌నాయక్, ఆర్ఎంఓ అరుణతార, దీపక్, తిరుమలాచారి, ప్రేమానంద్, ప్రేమ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బొమ్మలరామారం : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



మర్రిగూడ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

క్లుప్తంగా

పోలింగ్ సరళిపై ఆరా..

యాదగిరిగుట్ట: ఆలేరు అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తరువాత నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగిన పోలింగ్ సరళిపై బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి శుక్రవారం పార్టీ నేతలతో కలిసి యాదగిరిగుట్టలోని తమ నివాసంలో చర్చించారు. పోలింగ్ బూత్‌లో ఏజెంట్లు ఏ విధంగా వ్యవహరించారనే అంశాలను ఆరా తీశారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ నాడి ఏ విధంగా ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు ఏ విధమైన ఓట్లు పోలయ్యాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సదస్సును విజయవంతం చేయాలి

భువనగిరి క్రైం : హైదరాబాద్ మసాబ్‌ట్యాంక్‌లోని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియమ్‌లో నిర్వహించనున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జాతీయ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, , తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఓబీసీ జాతీయ కమీషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య , మోకా సత్తిబాబు, సీనియర్ జర్నలిస్ట్ సతీష్ చంద్ర, కర్నాటక హైకోర్ట్ సీనియర్ న్యాయవాది ఎస్. బాలక్రిష్ణన్, తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ సునీల్ గౌడ్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు శ్రీ బి. జయకర్, శ్రీ చెలకాని వెంకట్ యాదవ్, శ్రీ బి. కొండారెడ్డి, శ్రీ జి. జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌పీఏ జిల్లా అధ్యక్షుడు గోదా వెంకటేశ్వర్లు, సీహెచ్. సిద్ధి రాములు, యస్.జె శాంసన్, వీఎం కృష్ణారెడ్డి, శంకర్, సీనియర్ న్యాయవాదులు కల్లూరి రవీందర్ రెడ్డి, బాబురావు, ఎస్. శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న దివీస్ ఉద్యోగులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమలో శుక్రవారం దివీస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ సత్యచంద్రదివి వర్ధంతిని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో దివీస్ అథరైజెడ్ ఆఫీసర్ వి.వి.ఎల్ నర్సింహ్మారావు, వైస్ ప్రెసిడెంట్లు రామకృష్ణ, హేమంత్, పెండ్యాల శ్రీనివాస్, జనరల్ మేనేజర్‌లు పెండ్యాల సుధాకర్, తారక సత్యప్రసాద్, బాలకిషోర్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ కో-ఆర్డినేటర్, సావిత్రి, వైద్యులు నరేంద్ర, ఎన్‌సీవి.రాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంధం ఊరేగింపు

భువనగిరిటౌన్ : పట్టణంలోని దర్గా హజరత్ సయ్యద్ షా సాంటి రహమతుల్లా అలై దర్గా గంధం ఊరేగింపును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దర్గాలో పూల ఛాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి ఇబ్రహీం బియాబాని, జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ ఆఫీషియల్ కమిటీ మెంబర్ ఇంతియాజ్,సయ్యద్ అయ్యుబ్, తాహేర్, నజీర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

రాజాపేట: మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన నీల నర్సమ్మ, బిచ్చాల లక్ష్మయ్య కుటుంబాలకు శుక్రవారం జెల్ల పరమేష్ యువసేన ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన దప్పు కళ్యాణి కుటుంబ సభ్యులకు గౌటె లక్ష్మణ్ అర కింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్, ప్రసాద్, నాగేష్, పూస రాజు, కనకయ్య, సందీప్, కమలాకర్, భూపాల్, భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

రాజాపేట : ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మదర్‌డెయిరీ డైరెక్టర్లు చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, నాయకులు భాస్కర్ గౌడ్, తిరుమలేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష తులసీ దళార్చన

చిట్యాల: తిరు నక్షత్రం సందర్భంగా మండలంలోని నేరడ గ్రామంలో గల శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం లక్ష తులసీ దళార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీ సీ తారామంజనేయస్వామి విగ్రహాలకు తులసీ దళాలతో ప్రత్యేక అర్చనలు, పూజలు చేశారు. పూజల్లో ఆలయ అర్చకులు పాండు రంగాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, రామస్వామి, లక్ష్మయ్య, గోవర్ధన్, భిక్షం, ముషం శ్రీనివాస్ పాల్గొన్నారు.